విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

ఆదివారం 20 జూలై 2025 8 పేజీలు

పేదరికం లేని సమాజమే లక్ష్యం

- ఎన్నికల హామీలు నెరవేరుస్తున్నాం
- నూతన ఆరోగ్య కేంద్రం ప్రారంభం
- సీసీ రోడ్లకు శంకుస్థాపన
- ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-మార్కాపురం : ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండల కేంద్రంలో శనివారం రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డితో కలిసి ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడివుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో ఇప్పటివరకు రూ 9 కోట్లతో 18 ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా ఈ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎవరికైనా గుండె నొప్పి వస్తే వెంటనే ఈసిజి తీసి అవసరమైతే రూ.40 వేల విలువ గల ఇంజెక్షన్ ను స్టేమి కార్యక్రమం కింద సంబంధిత వ్యక్తికి వేసే సదుపాయాన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల కింద సేవలను అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే రూ 25 లక్షల వరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించేలా ఇన్సురెన్స్ పాలసీను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా ఆరోగ్యాంధ్రప్రదేశ్, ఆనందదాయక ఆంధ్రప్రదేశ్, లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే అందంగా ఉంటాం న్నారు. మన ఇల్లు, మన వీధి, మన గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ప్రతి నెలా 3వ శనివారం స్వచ్చాంధ్ర ప్రదేశ్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించు కోవడం జరుగుతున్నదన్నారు. ఈ నెలలో " ప్లాస్టిక్ కాల్యుషం అంతం " అనే అంశంతో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించా లని ప్రభుత్వం సూచించిందని, అందుకను గుణంగా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని, ప్రజలు కూడా సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియో గాన్ని నిషేదించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పించన్ రూ 4 వేల కు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే తల్లికి వందనం కార్యక్రమం క్రింద కుటుంబంలో ఎంతమంది పిల్లలు వుంటే అంతమందికి పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

మిగతా 2 లో ...

ప్లాస్టిక్ వాడొద్దంటూ ర్యాలీ

- కలెక్టర్,ఎమ్మెల్యే అధికారులు పెద్ద ఎత్తున ప్రచారం
- ప్లాస్టిక్ నిషేధం ప్రజలకేనా అధికారులకు పట్టదా?
- బాపట్ల మున్సిపల్ అధికారుల వింత ధోరణి
- అధికారులు తీరుపై ప్రజల తీవ్ర విమర్శలు

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : ప్లాస్టిక్ వాడొద్దు అంటూనే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ముద్రణ చేసి పెద్ద ఎత్తున అధికారులు వినియోగించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాన్ని వివరిస్తూ శనివారం బాపట్ల పట్టణంలో మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో భారీ ఎత్తున అవగాహన ర్యాలీ కలిగించారు.ఈ ర్యాలీలో సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణం నుంచి డంపింగ్ యార్డ్ వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ప్రదర్శించడంపై ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వినియోగం

మిగతా 2 లో ...

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 20 । జూలై । 2025

ప్లాస్టిక్ వాడొద్దుంటూ ర్యాలీ

(మొదటిపేజీ తరువాయి)

వద్దంటూనే ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ప్రదర్శించటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బాపట్ల మున్సిపల్ అధికారులు పెద్దఎత్తున చేస్తున్న ప్రచారానికి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు ఎందుకు వాడుతున్నారని బాపట్ల పుర ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం వారి కార్యాలయాల్లో వారు రోజువారి వినియోగంలో ప్లాస్టిక్ ఉంటుందని చర్చ జరుగుతుంది.కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు బాపట్ల జిల్లా కేంద్రంలో ఆయా ప్రధాన కూడలిలో ఉన్న ప్లాస్టిక్ ఫ్లెక్సీలు అధికారులకు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు వారి కార్యాలయాల్లో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు బదులు గుడ్డలపై ముద్రణ చేసిన వాటిని వినియోగించాలని ప్రజలు కోరుతున్నారు.ఇప్పటికైనా బాపట్లలో కార్యాలయాలు వద్ద ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ఫ్లెక్సీలు,హోర్డింగులు తొలగించి గుడ్డ సంచులతో ఉన్న వాటిని వాడుకలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

పేదరికం లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యం

అలాగే దీపం పథకం కింద అర్హులైన కుటుంబాలకు 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆర్థిక అసమానతలు, పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని, అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి 4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పేదలను బంగారు కుటుంబాలుగాను, వారిని అండగా నిలిచే వారిని మార్గదర్శకులుగా గుర్తించి వారిద్దరిని అనుసంధానం చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా రూపుదిద్దుకోవడం హర్షణీయమన్నారు. శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐసియు యూనిట్‌ను కూడా మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అనంతరం తర్లుపాడు మండలం, సీతానాగులవరం గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి, శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి తో కలసి శంఖుస్థాపన చేసారు. ఈ కార్యక్రమాల్లో తర్లుపాడు ఎంపిపి భూలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్ సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, నియోజక వర్గ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలోని దాదాపు 40 మందికి 24 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహనిధి చెక్కులను ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పంపిణి చేశారు.ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పార్టీ లకు అతీతంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బాధితులకు సహాయం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మరెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లచెరువు సత్యనారాయణ (చిన్న), నియోజకవర్గం లోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సరస్వతీ మాత విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర-సిఎస్ పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల ప్రాంగణంలో కదిరి బాబురావు విద్యాసంస్థలు మరియు కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఇరగని చలపతి రావు సహకారంతో నూతనంగా సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు.శనివారం విగ్రహ ఏర్పాటుకు కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి భూమిపూజ చేశారు.పార్థసారధి మాట్లాడుతూ త్వరలో సరికొత్త రూపురేఖలు దిద్దుకున్న దివ్యమైన సరస్వతి మాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ ఇరగని చలపతి రావు, స్కూల్ ఛైర్మెన్ మూరం మస్తాన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, ఉప సర్పంచ్ టి బాబురావు,పట్నం తిరుపతయ్య,నిమ్మల శ్రీనివాసులు,సున్నా నారాయణ, మాధవరావు, వెంకటాద్రి, అంజనాద్రి, లక్ష్మీనారాయణ,ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పాల్గొన్నారు.

కల్తీ విత్తనాల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : నియోజకవర్గంలో వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలు విక్రయ దారుల కఠినంగా వ్యవహరిం చాలని టిడిపి ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం జేడీ ఎ శ్రీనివాసరావు , ఎడి బాలాజీ నాయక్, ఏవో అనురాధలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతుల అభ్యున్నతికి మన కూటమిరైతుకి రాయితీలు అందిస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందే లక్ష్యంతో పొగాకు, మిర్చి, మామిడి, అపరాల రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో అన్ని చర్యలను తీసుకోవడం జరిగింది. పొగాకు రైతులను ఆదుకునేందుకు బర్లి పొగాకును కొనేందుకు 150 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ కూడా అందజేసింది. ఇలా రైతు సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా మన కూటమి ప్రభుత్వం పాలన సాగుతుంది. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు పండించే పంటలకు తగిన సూచనలు వ్యవసాయ అధికారులు అందజేయాలి, కల్తీ విత్తనాలను నివారించాలి. పురుగుమందులు, ఎరువులు అధిక ధరలకు అమ్మకుండా కట్టడి చేయాలి. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కఠినంగా వ్యవహరించాలి. అధునాతన వ్యవసాయ యంత్రాలను వినియోగించుకునే విధంగా రైతుల్లో చైతన్యం కలిగించాలి. ప్రభుత్వం సబ్సిడీపై ప్రతి మండలానికి అందజేస్తున్న డ్రోన్ల ద్వారా పురుగుమందులు ఎరువులు పిచికారి చేసుకొని లాభాలు పొందే విధంగా వ్యవసాయ అధికారులు రైతుల్లో చైతన్యం కలిగించాలని డాక్టర్ లక్ష్మీ వివరించారు. మన ప్రజా ప్రభుత్వంలో ప్రజల కోసం, ప్రజల బాగోగుల కోసం మన పాలకులు పడుతున్న తపన చూస్తున్నాం. అదే స్ఫూర్తితో అధికార యంత్రాంగం పనిచేయాలని ఆమె కోరారు.అనంతరం లక్ష్మి ని వ్యవసాధికారులు సన్మానించారు ఈ కార్యక్రమం లో జె డి ఎ శ్రీనివాసరావు, ఎ డి ఎ నాయక్, ఏవో అనురాధ పాల్గొన్నారు.

మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మెరుగైన ఆరోగ్యం కోసం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం అని తాసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర లో భాగంగా శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి మమ్మీ డాడీ సెంటర్ వరకు ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పంచాయతీ కార్యదర్శి జి. అరవింద రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మమ్మీ డాడీ సెంటర్ లో మానవహారం నిర్వహించి ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జీవి అరవింద రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను ప్రజలకు క్లుప్తంగా తెలియజేశారు ఆరోగ్యమైన జీవితం జీవించాలంటే ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని అంతేకాకుండా సరుకులు, కూరగాయలకు తప్పకుండా గుడ్డ సంచులు ఉపయోగించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం విద్యాసాగర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ, సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఏఎస్ఐ జిలాని భాష,టిడిపి నాయకులు పందిటి హరీష్, కొండిశెట్టి రమణయ్య, నర్సింగ్ సాంబయ్య, పిడుగు శ్రీనివాసులు, వాయునేని రాఘవ, బండ్ల నారాయణ ,విద్యా కమిటీ చైర్మన్ గుత్తి కొండలరావు, పాలపర్తి రమణయ్య, మొబీనా మౌలాలి, కొండా నరసింహులు, తోట రవి, నొస్సం నాగేంద్ర చారి, జూనియర్ అసిస్టెంట్ గరికపాటి వెంకటేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శంకరమ్మకు ఎమ్మెల్యే బూచేపల్లి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-దొనకొండ: వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డి పలు కుటుంబాలను శనివారం పరామర్శించారు. స్థానిక బేతెలుపురంలో ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన వైసీపీ కార్యకర్త గోనా శామ్యూల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యతో బాధ పడుతున్న అజీమ్‌ను పరామర్శించి ధైర్యం వహించాలన్నారు. కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న యామిరెడ్డి శంకరమ్మను పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా చిన్నగుడిపాడు గ్రామంలో చెట్టుపై నుండి పడి మరణించిన సూరా శివారెడ్డి కుటుంబ సభ్యులను కలిసి తాము అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, బత్తుల వెంకటసుబ్బయ్య, తమ్మనేని సుబ్బారెడ్డి, విప్పర్ల సుబ్బయ్య, గొంగటి పోలిరెడ్డి, సయ్యద్ ముజాయిద్, పాపా, డోలా చంద్ర, పిక్కిలి అంకయ్య తదితరులున్నారు.

ప్లాస్టిక్‌ను అంతం చేయటమే లక్ష్యం

ఎంపీడీవో దారహనుమంతరావు

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్లాస్టిక్‌ను అంతం చేయటమే లక్ష్యంగా ప్రజలను చైతన్య వంతులను చెయ్యాలని ఎంపీడీఓ దార హనుమంతరావు కోరారు. తాళ్లూరు చెత్త సంపద కేంద్రంను శనివారం సందర్శించి చెత్త నుండి పొడి చెత్త తడి చెత్త వేరు చేయటంతో పాటు ప్రజల నుంచి చెత్తను ఎలా సేకరించాలన్న విషయమై గ్రామ కార్యదర్శులకు వివరించారు. మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద ఎంఈఓ -1 జి సుబ్బయ్య, ఎంఈఓ -2 సుధాకర రావులు స్వర్ణాంధ్ర , స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు చిన నాటి నుండే స్వచ్ఛతపై అవగాహన కలిగించాలని కోరారు. వెలుగు వారి పొలెంలో హెచ్ఎం పోలం రెడ్డి సుబ్బా రెడ్డి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే అనర్థాలను వివరించారు. కురు కురే ప్యాకెట్స్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నందున జీర్ణవ్యవస్థ దెబ్బతింటుందని ప్రయోజ పూర్వకంగా ప్యాకెట్స్‌ను కాల్చి విద్యార్థులకు అర్థం అయ్యేలా వివరించారు.

స్త్రీనిధి నిధులు గోల్‌మాల్ పై విచారణ

విశాలాంధ్ర-పామూరు : మండల వెలుగు కార్యాలయంలో జరిగిన స్త్రీనిధి నగదు గోల్మాల్ పైవిచారణ చేపట్టినట్లు జిల్లా ఇన్ఛార్జి ఏపిడి కే లక్ష్మీరెడ్డి, జిల్లా ఏపీఎం ఉదయ్ కుమార్ లు తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నా ప్రమేయం లేకుండా ఐదు గ్రూపులకు సంబంధించిన 16 లక్షల 50 వేల రూపాయల నిధులను డిఫాల్ట్ గ్రూపులకు ఏపిఎం, సీసీలు బదలాయించి, నన్ను దోషిగా డ్వాక్రా మహిళలకు ప్రచారం చేస్తున్నారని విచారణ జరిపించి న్యాయం చేయాలని వివోఏ గా పనిచేసిన పల్లపు బేబీ ఈనెల 14 న జిల్లా ప్రజా సమస్యల విజ్ఞప్తుల వేదికలో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు శనివారం వెలుగు కార్యాలయంలో విచారణ చేపట్టిన లక్ష్మీరెడ్డి, ఉదయ్ కుమార్‌లు విలేకర్లతో మాట్లాడుతూ 2013 నుండి స్త్రీ నిధికి సంబంధించిన రికార్డులు, బ్యాంకు స్టేట్మెంట్లు ను పరిశీలిస్తున్నామని, నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. ఏపిఎం గంట విద్యాసాగర్, సీసీ సరళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అనుగుణంగా బోధించాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనా స్థాయిని దృష్టిలో ఉంచుకుని బోధన చెయ్యాలని మండల విద్యాశాఖాధికారి గురజాల సుబ్బయ్య కోరారు. మండలంలోని బొద్దికూంపాడు , తాళ్లూరు , తూర్పు గంగవరం ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన క్లస్టర్ స్థాయి సమావేశాలకు ఆయన హాజరు అయ్యారు. క్లస్టర్ చైర్మన్ పి సుబ్బారావు , సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు మరిచిన ప్రభుత్వం

యర్రగొండపాలెంలో బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాక్షస పాలన చేస్తుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను నిలదీసి బాబు చేస్తున్న మోసాన్ని ప్రజలకు తెలి సేందుకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ నియో జకవర్గ స్థాయి విస్తృత సమావేశం శనివారం యర్ర గొండపాలెంలోని వైష్ణవి గార్డెన్లో నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధికారప్రతినిధి శ్యామల మాట్లాడుతూ ఎన్నికల ముందు అలివికాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆ హామీలను అటకెక్కించటం చంద్ర బాబు నాయుడుకు అనాదిగా వస్తున్న ఆచారం అని అన్నారు. కూటమి ప్రభుత్వం మోసం చేసి గెలిచిన తర్వాత రాష్ట్రంలో అక్రమాలు, అన్యాయాలు, అఘాయిత్యాలు అరెస్టులు పాలన చేస్తుందన్నారు. 30 లక్షల మంది పేద ప్రజలకు పక్కా గృహాలు కట్టించిన ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని అన్నారు. తల్లికి వందనం అంటూ అర్హులైన తల్లులకు పథకాలు ఇవ్వకుండా పంగనామాలు పెట్టారన్నారు. దీపం పథకంలో సంవత్సరానికి మూడు సిలెండర్లు ఇస్తామని చెప్పే ఆ దీపం వెలగకుండానే ఆరిపోయిందని ఎద్దేవా చేశారు. మరో నాయకులు పిఠాపురం పీఠాధిపతైన పవన్ తన సొంత జిల్లాలో మహిళకు అన్యాయం జరిగితే మాట్లాడరు కానీ పక్క రాష్ట్రాల్లో ఊకదంపుడు ఉపన్యా సాలు. ఇస్తున్నారన్నారు. ఆయన జిల్లా లో ఆడపిల్లకు అన్యాయం జరిగితే మాట మాత్రం మాట్లాడ లేదని ఎవరైనా ప్రశ్నిస్తే తోలు తీస్తా, నారతీస్తా అంటారని అన్నారు. జిల్లా పరిషత్ చైర్పర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ తమ జీవితాంతం వైఎస్ జగనన్నతోనే తమ పయనం ఉంటుందని నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పొదిలి పర్యటనలో టీడీపీ వాళ్ళ తప్పులు చేస్తే దాచి పెట్టి అమాయకులను జైల్లో పెట్టారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ధైర్యంగా పోటీ చేసి మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2014లో బాబు మోసాలు చూశామని, 2024లో కూడా బాబు మోసగాడని నిరూపణ అయ్యిందన్నారు. పవన్ కళ్యాణ్ మార్కాపురంలో నిర్వహించిన సభలో 15 ఏళ్ళు కూటమి ప్రభుత్వంలో ఉంటామని చెప్పడమే జగనన్న అంటే వాళ్ళకు పట్టుకున్న భయాన్ని స్పష్టం చేస్తుందన్నారు. జగనన్నకు వస్తున్న ఆదరణ చూసి ఈవీఎంల ద్వారా అధికారంలోకి వచ్చిన కూటమికి ధడపట్టుకుందని చెప్పారు. మద్యం, ఇసుక, గ్రావెల్, రేషన్ మాఫియాలు రాజ్యమేలు తున్నాయన్నారు. తాను రాజకీ యాల్లో ఉన్నంత కాలం జగనన్నతోనే ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఇంచార్జ్ బత్తుల బ్రహ్మ నందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు పేరు చెప్తే వెన్నుపోటు, మోసాలు, దుర్మార్గాలు గుర్తుకు వస్తాయని చెప్పారు. ఆనాటి రాజన్నను ఈనాటి జగనన్న పేరు చెప్తే ఫీజు రీఎంబ్ మెంట్, ఆరోగ్య శ్రీలు, 108లు, 104లు, అమ్మవడి, దేశంలోనే ఎక్కడా లేని విధంగా గ్రామస్వరాజ్యం లో భాగంగా గ్రామగ్రామాన సచివాలయాలు గుర్తుకు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే రెడ్ బుక్ రాజ్యాంగం రాచరికపాలనను గుర్తుకు తెస్తుందని మండి పడ్డారు. చంద్రబాబు మోసాలు గురించి చెప్పాలన్నా రాజన్న, జగనన్న సంక్షేమం అభివద్ధి కార్యక్రమాలు గురించి చెప్పాలన్నా ఒకరోజు సరిపోదని అన్నారు. దర్శి ఎమ్మెల్యే బూచెపల్లి శివ ప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీ లు, ఎంపీటీసీలు, సర్పంచులు, బూతు కన్వీనర్ లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

21న వైసీపీ విస్తృత సమావేశం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గం 21వ తేదీన జరుగుతుందని గిద్దలూరు వైసీపీ ఇన్చార్జి కెపి నాగార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాబు అధికారంలోకి రావడానికి చేసిన అనేక హామీలు వాటి అమలు కోసం ప్రజల్లో చైతన్యత తీసుకు వచ్చి వైసిపి శ్రేణులను జాగరం చేసేందుకే సమావేశం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. హామీల అమలు కోసం వైసీపీ చేస్తున్న పోరాటాన్ని తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం పోరాటం చేస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయి స్తుందని ఆయన విమర్శించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకయ్యమ్మ జిల్లా రీజినల్ నాయకుడు శాఖ మూరి నాగేశ్వరరావు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొంటారని వైసీపీ శ్రేణులు సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

అభివృద్ధి కోసం నిరంతర పయనం

విశాలాంధ్ర-గిద్దలూరు : వెనుకబడిన ప్రాంతమైన గిద్దలూరు అభివృద్ధికి నిరంతరం కృషి చేసేందుకు సహకరించాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి రాత్రి చోళవీడులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తాను చేపట్టిన అనేక సంక్షేమ పథకాలే నేటికీ కొనసాగుతున్నాయని గత ఐదు సంవత్సరాల్లో కొత్త పథకం కొత్త శిలాఫలకం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఏడాది కాలంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని అడిగిన వెంటనే కాదనకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం అందిస్తున్నారని తెలిపారు. త్వరలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు జిల్లా మంత్రులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్ సీనియర్ టీడీపి నాయకుడు రాచర్ల సొసైటీ చైర్మన్ జీవనేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచి బత్తిని వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు వెంకటపతి, భూపని కాశయ్య జెపి చెరువు ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు, సుర ఆదినారాయణ రెడ్డి లక్ష్మిరెడ్డి తోపాటు చోళవీడ్ గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖలో భారీగా బదిలీలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల వ్యవసాయ శాఖ లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు భారీగా బదిలీలు అయ్యారు. మండలంలోని 17 సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు వివిధ మండలాలకు, వివిధ జిల్లాలకు బదిలీపై వెళ్లారు. వచ్చారు. సిహెచ్ శ్రీదేవి ఉలవపాడు మండలం లోని రామాయపట్నం నుండి నాయుడుపాలెం, కే క్రాంతి రత్న పులిపాడు నుండి పెద్ద ఉల్లగలకు, వి విజయ నిర్మల వేముల(1) నుండి కెల్లంపల్లి, వై రాధామని జమ్మలమడక నుండి మారెళ్ళ, బి అనిల్ కుమార్ పూరి మెట్ల నుండి ఈదర, టీ బాల వెంకయ్య మారెళ్ళ నుండి జమ్మలమడక, వి భారతి భాయి అర్ధవీడు మండలంలోని మొహిద్దిన్ పురం నుండి నూజిళ్లపల్లి, జే ఆంజనేయులు పెద్ద ఉల్లగల్లు నుండి పోలవరం, కె వీరాంజనేయులు తాళ్లూరు మండలంలోని లక్కవరం నుండి ముండ్లమూరు, షేక్ మసూన్ బాజీ దర్శి నుండి వేముల(2) ఎం తిప్పేస్వామి వేముల(2) వేముల (1), టి వీరాంజమ్మ నాయుడుపాలెం నుండి పూరిమెట్ల, షేక్ అఫ్రీన్ కొరిసపాడు మండలంలోని తమ్మవరం నుండి ఉమామహేశ్వరపురం, కే సువర్చల మార్టూరులోని మార్టూరు(3) నుండి పసుపుగల్లుకు వచ్చారని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు తెలిపారు.

బస్టాండ్‌లో క్యాంటీన్ ధరలపై కలెక్టర్ అగ్రహం

విశాలాంధ్ర-మార్కాపురం : ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం కలెక్టర్ డాక్టర్ తమీమ్ అన్సారీయా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయనతో పాటు సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ కూడా ఉన్నారు. బస్టాండ్ పరిసరాలలో శుభ్రత, ప్రయాణికులకు సరైన సౌకర్యాలు లేకపోవడం చూసి కలెక్టర్ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా క్యాంటీన్లలో అధిక ధరలు వసూలు చేస్తున్న క్యాంటీన్ నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించడం లేదని వ్యాఖ్యానించిన కలెక్టర్, అధికారుల నిర్లక్ష్యాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. మెరుగైన సేవలు అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి:సీపీఎం

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం మండల కమిటీ సమావేశం స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కే మాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై అదనపు భారం మోపడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమవుతుందని అన్నారు. ఈపాటికే విద్యుత్ బిల్లులో ప్రజలు వాడిన విద్యుత్ కన్నా అదనపు చార్జీలను భారీగా ప్రజల నుండి వసూ లు చేస్తున్నారన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ,

రోజురోజుకు దిగజారుతున్న కరివేపాకు ధరలు

-ఆందోళనలో అన్నదాత

విశాలాంధ్ర-ముండ్లమూరు : కరివేపాకు సాగు చేసిన రైతులు రోజు రోజుకు ధరలు దిగజారి పోతుండడంతో గిట్టుబాటు ధర లేక ఆందోళన చెందుతు న్నారు. ఇది ఇలా ఉంటే ఏడాది జనవరి నుండి ధరలు పడిపోతుండడంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతులు కరివేపాకు పంటను కోత కోయకుండా అలాగే ఉంచారు. ధరలు పెరుగుతాయని ఆశించిన రైతులకు చివరకు నిరాశ మిగిలింది. మరోపక్క తెగుళ్ల బారిన పడిన పంట దిగుబడి లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఈ ఏడాది జనవరిలో త టన్ను కరివేపాకు 38,000 ధర ఉండగా, మార్చిలో 24000 వేలకు తగ్గింది, జూన్ నెలలో టన్ను 2000 ఉండగా, జూలై నెలలో టన్ను నాలుగు వేలకు ధర ఉంది. ఇదిలా ఉంటే జూన్ నెలలో ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులు రాక నష్టాలు చవి చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు. ఏడుకొండలు జి రాజశేఖర్ రెడ్డి, వై.పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువులో నూతన ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తామని పుల్లలచెరువు ఆస్పత్రి నూతన వైద్యులు డాక్టర్ నక్కా శ్రీనాథ్ తెలిపారు. పుల్లలచెరువు ఆసుపత్రి నూతన వైద్యులుగా శుక్రవారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24 గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటానని తెలిపారు. వర్షాకాలంలో వచ్చే జ్వరాలను ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని ఆయన తెలిపారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. 108,104,ఫ్యామిలీ డాక్టర్ లాంటి కార్యక్రమాలు, సేవలపై ప్రచారం చేయాలన్నారు.

ఆలకూరపాడులో 'స్వచ్ఛభారత్'

విశాలాంధ్ర-టంగుటూరు : మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛభారత్ ఈవో సునీల్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని ముఖ్యంగా ఇంటి పరిసరాలను శుభ్రం ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. విద్యార్థులతో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేయించారు.

మాజీ కాంప్లెక్స్ చైర్మన్‌కు సన్మానం

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి మండలం పల్లమల్లి కాంప్లెక్స్ చైర్మన్ సింగమనేని వెంకట రాంబాబు టంగుటూరు మండలం బదిలీ కాగా వారిని శనివారం కాంప్లెక్స్‌లో కాంప్లెక్స్ తరపున అందరూ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అలాగే బదిలీ మీద పల్లమల్లి జడ్పీ.హెచ్.ఎస్. హైస్కూల్ హెడ్మాస్టర్‌గా వచ్చిన శ్రీ రంగ సాయికి వెల్కమ్ చెబుతూ అందరూ ఘన సన్మానం చేశారు. వెంకట్ రాంబాబు గురించి అందరు మాట్లాడుతూ వారు సమయపాలన బాగా పాటించే వారని,క్రమశిక్షణ కలిగిన వారని, వారు అడ్మినిస్ట్రేషన్ వర్క్ బాగా తెలిసినవారని అందరూ కొనియాడారు. కాంప్లెక్స్ సెక్రెటరీ రామ్మోహన్, చలువాది శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, కల్లగుంట్ల ఆదిశేషు, రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర -చీమకుర్తి: చీమకుర్తి పురపాలక సంఘం నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర విజన్ 2047 లో భాగంగా ప్రతినెల మూడవ శనివారం జరిగిన కార్యక్రమంలో ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన ర్యాలీ జరిగింది. ఈ కార్య క్రమంలో పట్టణ టీడీపీ నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం మాట్లాడుతూ ప్లాస్టిక్ వలన రాబోయే కాలంలో భూమి మొత్తం కలుషితమై పంటలు పండటం చాలా కష్టమవుతుందని భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మనమందరం కూడా ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయాలని ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్స్ ను తయారు చేసే పరిశ్రమలు మూసివేయాలని ప్రతిజ్ఞ చేయించారు. టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య,సూరంపల్లి హనుమంతరావు, కందిమల్ల గంగాధర్,గొల్లపూడి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణయ్య సానిటరీ ఇన్స్పెక్టర్ డి.రమణారెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు న్యాయం

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో అర్హులైన అన్ని వర్గాల ప్రజల సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపిటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 279 వ బూత్ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను తెలుసుకుంటూ రాబోయే కాలంలో అందించబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ఒంగోలు: పేద విద్యార్థి చదువు నిమిత్తం సూర్యశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీ కృష్ణ రూ.16వేలు ఆర్థిక సహాయం చేశారు. సంతనూతలపాడుకి చెందిన షేక్ అబ్దుల్ గఫూర్ అనే బాలుడికి కొన్ని సంవత్సరాల క్రితం నాన్న క్యాన్సర్ తో చనిపోయాడు. అమ్మ కూడా ఈమధ్య అనారోగ్యంతో చనిపోయింది. ఈ బాబు కుటుంబ పోషణ భారం స్కూల్ ఫీజు వృద్ధురాలు అయినటువంటి షేక్ మహబూబ్ బీ కి కష్టంగా మారింది. వారి కష్టం తెలుసుకున్న సూర్యా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్య ద్ షహనాజ్ ప్రవాస భారతీయుడు రాజు గోపాల్ సహకారంతో ఆ విద్యార్థి ఫీజు రూ.16వేలు నేరుగా స్కూల్ కి వెళ్లి మండవ మురళి కృష్ణ చెల్లించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ ఎస్కే సర్దార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

టంగుటూరులో 'స్వచ్ఛభారత్-స్వచ్ఛఆంధ్రప్రదేశ్'

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని సచివాలయం వన్ వద్ద స్వచ్ఛభారత్‌స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కార్యక్రమం గ్రామ కార్యదర్శి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దేవసేన కుమారి విచ్చేసి ఆమె మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంటే మన ఆరోగ్యం ఉంటామని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని చెత్త బండి వచ్చినప్పుడు చెత్త వెయ్యాలని పొడి చెత్త తడి చెత్త వేరు వేరు డాంట్లో వేసుకుంటే డంపింగ్ యార్డ్‌లో ఎరువు తయారు చేయొచ్చని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్ది రాల మమత సచివాలయం సిబ్బంది , కార్మికులు పాల్గొన్నారు.

ట్రంకు రోడ్డు విస్తరణ విరమించుకోవాలి

- విస్తరణ జరిగితే మా వ్యాపారాలు ధ్వంసమే
- దాదాపు పదివేల కుటుంబాలు రోడ్డున పడతాయి
- మీడియా ఎదుట వాపోయిన వ్యాపారులు

విశాలాంధ్ర -ఒంగోలు: ఒంగోలులోని ట్రంకు రోడ్డు విస్తరణ ఆలోచనను విరమించుకోవాలని ఆర్యవైశ్య ట్రంకు రోడ్డు వ్యాపారుల సంఘం అధ్యక్షులు కూరపాటి సత్యనారాయణ కోరారు. స్థానిక ట్రంకు రోడ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయ న మాట్లాడుతూ ట్రంకు రోడ్డును 48 అడుగుల నుండి వంద అడుగుల విస్తరణ చేసే ఆలోచనను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, మునిసిపల్ అధికారులు విరమించు కోవాలని కోరారు. ట్రంకు రోడ్డుపై సుమారు 254 మంది చిన్న వ్యాపారులు తమ కుటుంబాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. తాతల నాటి నుండి ఆస్తులు సంక్రమించా యన్నారు. మున్సిపల్ అధికారుల నివేదిక ప్రకారం రోడ్డు విస్తరణ జరిగితే దాదాపు 140 దుకాణాలు పూర్తిగా పోతాయి అన్నారు. మరో 20 దుకాణాలు 5, ఆరు అడుగులు మాత్రమే మిగులుతాయి అన్నారు. ఆయా కుటుంబాలు పూర్తిగా దుకాణాలపైన ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి అన్నారు. 2003 సంవత్సరంలో ట్రంకు రోడ్డును 28 అడుగుల నుండి 48 అడుగులకు విస్తరణ చేసినప్పుడు ఎలాంటి నష్టప రిహారం తీసుకోకుండా ప్రభుత్వానికి తమ స్థలాలు అప్పగించామన్నారు. ఒంగోలులోని ప్రధాన రహదారు లుగా కర్నూల్ రోడ్, గుంటూరు రోడ్డు, మంగమూరు రోడ్డు, అంజయ్య రోడ్డు, నెల్లూరు బస్టాండ్ రోడ్డు అభివృద్ధి చెందాయి అన్నారు. ట్రంకు రోడ్డుపై ఎటువంటి ట్రాఫిక్కు కూడా ఉండదన్నారు. ఈ రోడ్డుపై దుకాణ యజమానులతో పాటు పనిచేసే కార్మికులతో కలిపి దాదాపు పదివేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయన్నారు. రోడ్డు విస్తరణ జరిగితే వారంతా నిరాశ్రయులుగా, నిరుద్యోగులుగా మిగిలిపోతారు అన్నారు. అభివృద్ధి చెందిన నెల్లూరు, గుంటూరు, విజయవాడ వంటి పెద్ద నగరాలలో పాత వీధులు వన్వే కాపుతోనే నడుస్తున్నాయన్నారు. 2003లో టీడీపీ మున్సిపల్ చైర్మన్ ఆర్యవైశ్య నాయకులు యక్కల తులశి రావు సారథ్యంలో 26 అడుగులు ఉన్న ట్రంకు రోడ్డును 48 అడుగు లకు విస్తరించారన్నారు. అప్పుడు ఇకపై ఎటువంటి విస్తరణ జరగదని టిడిపి నాయకులు హామీ ఇచ్చారన్నారు. దీంతో తాము ఎటువంటి నష్టపరిహారం తీసుకోకుండా తమ స్థలాలను అప్పగించడమే కాకుండా, సొంత ఖర్చులతో షాపులను మళ్లీ నిర్మించుకొని వ్యాపారాలు సాగిస్తున్నా మని పేర్కొన్నారు. 48 అడుగులు ఉన్న ట్రంకు రోడ్డును 60 అడుగుల వరకు విస్తరణ చేస్తే బాధితులు కొద్ది మందే ఉంటారని పేర్కొన్నారు. షాపులో యజమా నులను నచ్చచెప్పి ఒప్పిస్తామన్నారు. స్థలం కోల్పోయిన వారికి మార్కెట్ విలువ ప్రకారం పాత కూరగాయల మార్కెట్ వెనుక, అన్న క్యాంటీన్ వెనుక ఉన్న స్థలం, పవర్ ఆఫీస్ ముందు ఉన్న స్థలం, నెల్లూరు బస్టాండ్‌లోని మునిసిపల్ హైస్కూల్ స్థలంలో ప్రభుత్వమే దుకాణాలు నిర్మించి రిజిస్ట్రేషన్ ప్రతి పాదికన ఇవ్వాలని కోరారు. విస్తరణ పనులు కూడా 12 నెలల తర్వాత మాత్రమే ప్రారంభించాలని, ఈ లోపు స్టాక్ తగ్గించుకొని కొనుగోలు ఆపుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ చీమకుర్తి రాఘవరావు, దేవకి వినోద్ కుమార్, కార్యవర్గ సభ్యులు గొల్ల శ్రీనివాసరావు, పువ్వాడ యానాదిశెట్టి, నల్లమల్లి వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి, పద్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు వేయండి మహాప్రభో..

విశాలాంధ్ర-గిద్దలూరు : కంభం గిద్దలూరు వెళ్లే సోముదేవపల్లి సంగం పేట రోడ్లో మెటల్ రోడ్డు స్థానంలో తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని గుడిమెట్ల ఒద్దులవాగుపల్లి సంగ పేట కిష్టాపురం ప్రజలు కోరుతున్నారు. సోముదేపల్లి సంగపేట రామాపురం గుడిమెట్ల సత్యవోలు రంగారెడ్డి పల్లె ప్రజలు కంభం వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్లు తిరిగి వెళ్ళాలి. దీంతో అధికారులు సంగపేట మీదుగా కిష్టాపురం నుంచి కంభం వెళ్లే బస్సును వేశారు. దీంతో ప్రయాణం సులువుగా 11 కిలోమీటర్ల తోనే విజయవాడ గుంటూరు హైదరాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లేందుకు ఈజీగా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కిష్టాపురం సంగపేట మధ్యలో గుంటల్లాగా ఏర్పడడంతో మధ్యలో నీళ్లు ఉండటంవల్ల బస్సులు ప్రయాణం మధ్యలోనే ఆగిపోవడం లాంటి జరగడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు గుంతల వల్ల బస్సు కూడా నిలిచిపోవడంతో ఈజీగా ఉన్న ప్రయాణాన్ని రెండు గంటల సమయం అదనపు చార్జీతో ప్రయాణం చేస్తూ వచ్చిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తులు చేస్తున్నారు ఫిర్యాదు చేసినట్లు లీగల్ పర మెడికల్ కార్యకర్త గూడూరి అనోజీ రావు తెలిపారు. అధికారులు ఇప్పటికైనా తారు రోడ్డు విషయం చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత గ్రామస్తులు కోరుతున్నారు.

రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రజల అభివృద్ధికి అవకాశం ప్రతివారు తోడ్పాటు ఇవ్వాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం మెప్మా ట్యాబులను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ ప్రమేయాలలో భాగంగా మున్సిపల్ పరి పాలనలో పారదర్శకత, వేగం, సమర్థత పెంపొందించడానికి మెప్మా ఉద్యోగులకు ట్యాబుల పంపిణీ చేయడం ఎంతో హర్షణీ యమైన విషయం. ఈ ట్యాబుల ద్వారా పేద ప్రజలకు అందించాల్సిన సేవలు మరింత స మర్థవంతంగా, వేగంగా అందించబడతాయి. ఫీల్డ్ లెవెల్ మిషన్ ఫంక్షనరీస్ ద్వారా లైవ్ డేటా ఎంట్రీ, సేవల పరిపాలన, హక్కుల సదు పాయాలపై పర్యవేక్షణ మరింత మెరుగుపడుతుంది" అని తెలిపారు. మున్సిపా ల్ సిబ్బంది, మెప్మా ఫీల్డ్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

విశాలాంధ్ర-టంగుటూరు : దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని మండల విద్యాధికారి 2 తన్నీరు బాలాజీ అన్నారు. జమ్ములపాలెం ఆదర్శప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మక్కెన వెంకట్రావు పాఠశాలకు 35 వేల రూపాయల విలువచేసే కంప్యూటర్, ప్రింటర్ బహూక రించారు. పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ బహూక రించిన మక్కెన వెంకట్రావుని ఆయన అభినందించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కొమ్మినేని శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, జ్యోతి రమాదేవి మరియు ఎస్ఎంసీ చైర్మన్ యమున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ యమున, రామారావు, వంశీ పాల్గొన్నారు.

పేద కుటుంబాల గుర్తింపులో అలసత్వం వద్దు

విశాలాంధ్ర-గిద్దలూరు : పేద కుటుంబాలను గుర్తించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడే సర్వేల్లో తీసుకుని నిర్ణయాలు అలస్తం కూడదని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కార్యాల యంలో అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రతి అధికారి ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను సేవా దృక్పథంతో, మానవతా దృక్పథంతో అనుసంధానంగా ఉండి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా కృషి చేయాలని సూచించారు. అధికార యంత్రాంగానికి సక్రమంగా సహకరించాలని అభిప్రాయపడారు. కంభం మండలానికి చెందిన ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేటాయించిన తేదీలలో కొనుగోలు కేంద్రానికి పొగాకు తేవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు తాము పండించిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునేందుకు తమకు కేటాయించిన తేదీల లోనే కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్‌వీపీ కుమారి అన్నారు.ఆమె మండలంలో జాగర్లమూడి, గన్నవరం గ్రామాలలో పర్యటించి పొగాకు కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి రైతులు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పొగాకు గ్రేడింగ్ చేసేటప్పుడు తాడును తీసివేయాలని,పచ్చ,నల్ల ఆకులు తీసివేసి చెక్కులు కట్టాలని తెలిపారు. తేమశాతం 20 శాతం కన్నా తక్కువగా ఉండాలని,20 శాతం కంటే ఎక్కువ ఉన్న చెక్కులను తిరస్కరించడం జరుగుతుందని తెలిపారు.చెక్కు సైజు 25 కిలోల కంటె ఎక్కువ 150 కిలోల కంటె తక్కువగా ఉండాలన్నారు.నాణ్యత ప్రమాణాల గురించి మండలంలోని అన్ని గ్రామాల రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 36ను అమలు చేయాలి

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాలలో మునిసిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ కార్మికులు చేస్తున్న సమ్మె శనివారంతో ఏడు రోజులకు చేరుకుంది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ జీవో నంబర్ 36ను అమలుచేయమని అదేవిధంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,ఇదే విషయం సుప్రీంకోర్టు స్పష్టం చేసిన ప్రభుత్వాలు అమలు చేయడంలేదన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు అమలు చేయకపోతే నిరాహారదీక్షలకు దిగుతాం అని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకంతో తీవ్ర ముప్పు

విశాలాంధ్ర-చీరాల రూరల్ : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతుందని చీరాల మండలం దేవాంగ పురి గ్రామ పంచాయితీ కార్యదర్శి మండలపు శ్రీనివాస రావు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శివన్నారాయణ ఆదేశానుసారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో బీవి అండ్ బీఎన్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డంపింగ్ యార్డు ఆవరణలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత గుండె చికిత్స వైద్య శిబిరం

విశాలాంధ్ర - మార్టూరు : మండల కేంద్రం మార్టూరులో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రముఖ హృద్రోగ నిపుణులచే ఉచిత గుండె వైద్య చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ప్రకటనలో తెలిపారు.స్థానిక స్టేట్ బ్యాంక్ సెంటర్ ఎదురు సాయి రెసిడెన్సీ అపార్ట్మెంట్ వద్ద మార్టూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రముఖ గుండె వైద్యులు డాక్టర్ కార్తీక్ నాయుడు,డాక్టర్ నాగ కిరణ్‌లు పాల్గొంటారని వారు తెలిపారు.గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులు వైద్య శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు. వైద్య శిబిరంలో గుండె పరీక్షలు,ఈసీజీ,ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని గతంలో ఆసుపత్రికి వెళ్లిన రోగులు పాత రికార్డులు శిబిరానికి తీసుకొని రావాలని వారు కోరారు.

క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం

విశాలాంధ్ర-పిట్లవానిపాలెం : మండలంలో చందోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 19 ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి రాజారత్నం పాల్గొని ఉపాధ్యాయులకు నూతన పాఠ్యాంశాలు,విద్యా బోధన గురించి మెలకువలను వివరించారు. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.బుల్లెమ్మ, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

విశాలాంధ్ర - పిట్లవానిపాలెం : ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరూ నిషేధించాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ విజయ లక్ష్మి, చందోలు ఎస్సై ఎం.వెంకట శివ కుమార్ సంయుక్తంగా అన్నారు.శనివారం మండలంలోని చందోలులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వస్తువుల వాడకం నిషేధం,ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల వచ్చే అనర్థాల గురించి దుకాణాల వ్యాపారస్తులకు వారు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు అతి ప్రమాదకారిగా మారిన ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని ప్రతి ఒక్కరు నిర్మూలించాలని పిలుపునిచ్చారు.అనంతరం మానవహారంగా ఏర్పడి అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ప్రస్తుత సమాజంలో ప్రజలు కాలుష్య కోరలలో చెప్పుకొని వివిధ రకాలైన రోగాల బారిన పడుతున్నారని మండల విద్యా శాఖ అధికారి పులిలాజర్ అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా శనివారం ఆరేపల్లి యూపీ స్కూల్ ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు వాతావరణ సమతుల్యతకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని,అందరూ తమ ఇంటి పరిధిలోను ఖాళీ స్థలాలలోనూ మొక్కలు నాటాలన్నారు. ప్రధానోపాధ్యాయులు కాటూరు నాగేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - మార్టూరు : జాతీయ రహదారిపై శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.ఈ ఘటన మండలంలోని ఇసుక దర్శి ఫ్లైఓవర్ పై జరిగింది. హైవే మొబైల్ సిబ్బంది రవి వివరాలు ఇలా ఉన్నాయి.విజయవాడ నుండి నెల్లూరు జిల్లా కలిగిరి ఉల్లిపాయల లోడుతో వెళుతున్న టాటా ఏస్ వాహనాన్ని అదే మార్గంలో జార్ఖండ్ నుండి నెల్లూరు వెళుతున్న మరో లారీ వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ప్రమాదంలో టాటా ఏస్ ఆటో డ్రైవర్ చిలక మహేష్ తీవ్రంగా గాయపడ్డాడు. వాహనం, అందులోని ఉల్లిపాయలు రహదారికి అడ్డంగా పడిపోయాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది గాయపడిన డ్రైవర్ మహేష్‌ను మార్టూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వేమూరులో స్వచ్ఛాంధ్ర ర్యాలీ

విశాలాంధ్ర-వేమూరు : స్వచ్ఛ్- ఆంధ్ర, స్వచ్ఛ-దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో స్వచ్ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులు, అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పరిసరాల పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని నినాదించారు.ఎస్సీ పిడబ్ల్యూసి షెడ్‌లో విద్యార్థులకు చెత్త నుంచి సంపద సృష్టి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ సుశీల, ఈఓపిఆర్డి శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఏల్చూరులో డంపింగ్ యార్డు పరిశీలన

విశాలాంధ్ర-సంతమాగులూరు : ఏల్చూరులోని చెత్త నుంచి సంపద తయారు కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి ఇ.వేణుగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించేలా పారిశుద్ధ్య కార్మికులకు వివరించాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్రం వద్ద ఉన్న చెత్త నిల్వలను ఏ విధంగా డంప్ చేయాలనే దానిపై కార్యదర్శి పూర్ణచంద్‌కు సూచనలు చేశారు. తడి, పొడి వ్యర్థాలను వేరుచేసి కేంద్రంలో ఏర్పాటు చేసిన తొట్టెలలో నిల్వ చేస్తే వానపాములు వృద్ధి చెంది ఎరువుగా మారుతుందని చెప్పారు. ఈ ఎరువులు రైతులకు విక్రయం చడం ద్వారా పంచాయతీకి నిధులు సమకూర్చుకోవచ్చని తెలిపారు. పంట పొలాలకు మంచి దిగుబడులు వచ్చేందుకు ఎరువులు దోహదపడతాయని చెప్పారు. ఎంపీడీవో జ్యోతిర్మయి ఉన్నారు.

కార్మికులకు పారిశుద్ధ్య కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-సంతమాగులూరు : అడవిపాలెం గ్రామ పంచాయితీలోని కార్మికులకు పారిశుద్ధ్య కిట్లు పంపిణీని శనివారం చేపట్టారు.ఈసందర్భంగా ఎంపీ డీవో జ్యోతిర్మయి, సర్పంచ్ దిండు హనుమంత రావు చేతులు మీదుగా చేతి గ్లౌజు, బూట్లు, తలకు హెల్మెట్‌లను అందజేశారు. ఎంపీ డీవో మాట్లాడుతూ గ్రామంలో సేకరించిన చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వీధుల్లో ఎక్కడ పడితే అక్కడ వ్యర్థాలు వేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేష్ నాయక్, సచివాలయం సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్టీఆర్ సర్కిల్ నుండి రింగ్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టిడిపి నేత అనగాని శివప్రసాద్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి,మున్సిపల్ కమిషనర్ కె. సాంబశివరావు, అధికారులు, విద్యార్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - నిజాంపట్నం : పరిసరాల పరిశుభ్రతను పాటించడం మన అందరి బాధ్యత అని ఎంపీడీవో ఎన్. నాగలక్ష్మి, నర్రావారిపాలెం ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు కన్నా మొగధారమ్మ అన్నారు.మండలంలోని దిండి పంచాయతీ నర్రావారిపాలెం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి ప్లాస్టిక్ ని నిషేధిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల వచ్చే అనర్థాలపై గ్రామంలో ఎంపీడీవో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో దిండి పంచాయతీ కార్యదర్శి శ్రీవల్లి, పాఠశాల ఉపాధ్యాయుడు మౌలాలి, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కర్లపాలెం : హైవెండ్ ప్రైమరీ & హై స్కూల్లో శనివారం ఘనంగా రంగుల దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో చిన్నారులు, ఉపాధ్యాయులు వివిధ రంగుల ఆకృతులను తయారు చేసి తరగతి గదులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం చూపరులను ఎంతో ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెదమల్లు ఉదయ్ చంద్రరావు, మేనేజింగ్ డైరెక్టర్ సాయి మహేంద్ర బాబు, డైరెక్టర్ చాందిని ఉపాధ్యాయులు ఫరీదా, రజియా, అనూష, బ్యూలా, జరీనా, వినీత షబీనా, ద్వారక, రమణ తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లపై అపోహలు వద్దు

– సీఎండి పుల్లారెడ్డి

విశాలాంధ్ర-బాపట్ల : స్మార్ట్ మీటర్లపై ఎటువంటి అపోహలు వద్దని సెంట్రల్ పవర్ కార్పొరేషన్ సిఎండి పి.పుల్లారెడ్డి తెలిపారు.స్థానిక బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బాపట్ల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా పుల్లారెడ్డి మాట్లాడుతూ స్థానికంగా సమావేశాలు నిర్వహించి ప్రజల్లో స్మార్ట్ మీటర్ల పై అపోహలు తొలగించాలని చెప్పారు.పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజల్లోకి మరింత అవగాహన కలిగించాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్యూర్ తగ్గించాలని సూచిం చారు. లో వోల్టేజ్ సమస్యలు విద్యుత్ అంతరాయాలు లేకుండా ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని అధికారులు అందరూ నిరంతరం కృషి చేయాలని చెప్పారు. టెక్నికల్ డైరెక్టర్ ఏ.మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ ఫైనాన్స్ ఎస్.వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ప్రాజెక్ట్ మూర్తి, బాపట్ల జిల్లా ఎస్. ఈ జి.ఆంజనేయులు, బాపట్ల జిల్లా ఇఇలు, డిప్యూటీ ఇఇలు, ఏఈఈలు పాల్గొన్నారు.

రైతు బంధు పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు

విశాలాంధ్ర – అద్దంకి : రైతు బంధు పథకం ద్వారా అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వనున్నట్లు ఏఎంసి చైర్మన్ వరగాని పద్మావతి తెలిపారు. అద్దంకి ఏఎంసి నూతన పాలక మండలి సమావేశం చైర్మన్ వరగాని పద్మావతి అధ్యక్షతన స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శనివారం జరిగింది. సమావేశంలో ఏఎంసి ఆదాయ వ్యయాలు, నూతన కార్యాలయ భవనం నిర్మాణం, రైతు బజారుకు స్థల సేకరణ గురించి చర్చించినట్లు చైర్మన్ తెలిపారు.సమావేశంలో ఏఎంసి వైస్ చైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ సూర్యప్రకాశ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు చేయూత కల్పనే పీ4 ఉద్దేశం

విశాలాంధ్ర-సంతమాగులూరు : ఆర్థిక సమస్యలతో సతమతమ వుతున్న అర్హులైన పేదలను గుర్తించి, వారికి సంపన్నుల ద్వారా చేయూత కల్పించడమే పీ4 లక్ష్యం అని సర్పంచ్ జిర్రా విజయబాబు అన్నారు. శనివారం పాతమాగు లూరు సచివాలయంలో పీ4 సర్వేపై డిప్యూటీ ఎంపీడీవో శివరామ కృష్ణప్రసాద్ అధ్యక్షతన అవగాహన గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు అట్టడుగున ఉన్న పేదలను దత్తత తీసుకునేం దుకు మార్గదర్శిలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అలాగే వారి జీవన ప్రమాణాలు మెరుగు పడటానికి మీవంతు సహాయ సహకారాలు అందించాల న్నారు. అలాంటి వారు మన గ్రామంలో, పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లయితే వారికి పీ4 లక్ష్యాలను వివరించాలన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జానీబాషా, సాయి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు చల్లా నాగేశ్వర రావు, వార్డు సభ్యులు చల్లా ధర్మారావు, బండి ఓబుల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుమ్మా జ్యోతి, డీలర్ గన్నవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

– అడవిపాలెంలో గ్రామసభ : అందరి సహకారంతోనే పీ4 లక్ష్యాలను అధిగమించవచ్చని ఎంపీడీవో జ్యోతిర్మయి చెప్పారు.అడవిపాలెంలో సర్పంచ్ దిండు హనుమంతరావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు.ఎంపీడీవో అతిథిగా విచ్చేసి పీ4 సర్వేపై అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో కార్యదర్శి రమేష్ నాయక్ పాల్గొన్నారు.

క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు

విశాలాంధ్ర – బల్లికురవ : మండలంలో నాలుగు క్లస్టర్లైన జడ్పీహెచ్ఎస్ కొప్పెరపాడు, జడ్పీహెచ్ఎస్ వైదన,జడ్పీహెచ్ఎస్ బల్లికురవ, జడ్పీహెచ్ఎస్ కొనిదెనలలో క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు శనివారం నిర్వహించారు. నూతన విద్యావిధానంలో భాగంగా సిలబస్‌ను ఎప్పటికప్పుడు పూర్తి చేయుట గురించి, డ్రాప్‌అవుట్ విద్యార్థులను పాఠశాలలో చేర్చుట గురించి చెప్పారు.ప్రతి ఉపాధ్యాయునకు సబ్జెక్టు వారీగా హ్యాండ్ బుక్స్ ఇచ్చారు. ప్రతి ఉపాధ్యాయుడు కూడా హ్యాండ్ బుక్‌ని ఉపయోగించి తరగతి గదిలో పాఠాలు ఎలా బోధించాలో వివరించారు. ఎంఈఓ-2 కే.రమేష్ బాబు అబ్జర్వ్‌గా ఉండి పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు ఎస్. మారుతి, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్వాడీల శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర – బాపట్ల : అంగన్వాడీ కేంద్రలకు పిల్లలను ఆకట్టుకునే విధంగా టీచర్లు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని విస్తరణ శిక్షణా కేంద్రంలో అంగన్వాడీ టీచర్ల శిక్షణ తరగతులను ఆయన తిలకించారు.ఈ కార్యక్రమంలో విజయ నగరం జిల్లా నుండి సోదన శిక్షణా బృందం గౌరవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బాపట్లలోని అంగన్వాడీ టీచర్లకు 4 బ్యాచ్లవారీగా రెండు రోజులు పాటు శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ శిక్షణా తరగతులలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు పాఠాలను బోధించే క్రమంలో,పిల్లల యొక్క శారీరక దృఢత్వాన్ని,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే విధంగా పిల్లలను పాఠశాలకు ఆకర్షితులు అయ్యే విధంగా ఆటపాటలతో పిల్లలకు ఏ విధంగా పాఠాలు చెప్పాలో ఈ విషయమై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ టీచర్లు కేంద్రాలకు వచ్చే పిల్లలను సొంత బిడ్డల వలె చూడాలని,వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పాలని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఆయన టీచర్లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,సిడిపిఓ లక్ష్మీపార్వతి,అంగన్వాడీ టీచర్లు,సోధన శిక్షణా బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉపకారాగారాన్ని న్యాయమూర్తుల సందర్శన

విశాలాంధ్ర – రేపల్లె : రేపల్లె ఉపకారాగారాన్ని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎస్పీ డి.వెన్నెల, అదనపు జూనియర్ సివిల్ జడ్జి గీత భార్గవిలు శనివారం సబ్ జైలును సందర్శించారు. సబ్ జైల్లో రికార్డులను పరిశీలించారు.ఖైదీల వివరాలను అడిగి తెలుసుకు న్నారు.అనంతరం సబ్ జైల్‌ఆవరణలో ఖైదీలకు ఉచిత న్యాయ అవగాహన శిబిరం నిర్వహించారు.ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి న్యాయమూర్తులు వివరించారు. కార్యక్రమంలో సబ్ జైల్ అధికారి వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలి

విశాలాంధ్ర – వేమూరు : నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు కలిగిన పోలింగ్ బూత్‌ల స్థానంలో కొత్త పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసేందుకు రాజకీయ పార్టీల నాయకులు ప్రతిపాదనలు అందించాలని వేమూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి నాగిరెడ్డి అన్నారు.శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో ఉన్న ఓటర్లకు సరిపడా పోలింగ్ బూత్‌లు లేవని,కొత్త బూత్‌ల ఏర్పాట్లు ప్రతిపాదనలో ఉన్నాయని అందులో భాగంగా కొత్తగా పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసేందుకు అన్ని పార్టీల నాయకులు తగు విధమైన ప్రతిపాదనలు అందించాలన్నారు.దాని ప్రకారంగా పోలింగ్ బూత్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కొత్త ఓటర్ల నమోదు చేర్పులు మార్పులపై పార్టీ నాయకులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, ఐదు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం

విశాలాంధ్ర-చీరాల రూరల్ : స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తోట వారి పాలెం గ్రామంలో ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ఆదేశానుసారం ఒకటవ, రెండవ సచివాలయ కార్యదర్శులు భారతి,పావనిల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు.తడి చెత్త,పొడి చెత్త విడివిడిగా వేయాలని,ఒకసారి వినియోగించే ప్లాస్టిక్‌ను ఉపయోగించరాదని, ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ గ్లాసులను నిషేధించినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తెలుగు దేశం పార్టీ నాయకులు నాదెండ్ల కోటేశ్వరరావు,సలగల యెహోవా, నాగరాజు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, తోట కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-రేపల్లె : పట్టణంలోని నెహ్రూ విగ్రహం సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రోడ్డుకు ఇరువైపులా వ్యాపార సంస్థల వారు షాపులు ముందు సుమారు 15 నుండి 18 అడుగులు రోడ్డు ముందుకు ఆక్రమించుకుని ఉన్న ఆక్రమణలను శనివారం జేసీబి సహాయంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికా రులు శనివారం తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ తొలగింపు కార్యక్రమంలో షాపులు వారు అక్కడక్కడ మున్సిపల్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. షాపుల వద్ద ఉన్న నేమ్ బోర్డులు, విద్యుత్ లైట్లు, స్తంభాలు, మురుగు కాలువల పై వేసిన సిమెంట్ దిమ్మలు, నాపరాళ్ళు జేసీబి సహాయంతో టౌన్ ప్లానింగ్ అధికారి గోవర్ధన్ మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు టౌన్ ప్లానింగ్ సచివాలయ సిబ్బంది దగ్గర ఉండి తొలగింపు చర్యలు చేపట్టారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు పట్టణం అభివృద్ధి చేసే చర్యల్లో భాగంగా స్వచ్ఛ రేపల్లె దిశగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టి అందులో భాగంగా ప్రధానమైన ప్రకాశం రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వరకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించడం వలన ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అందులో భాగంగానే వ్యాపార సంస్థల ముందు ఉన్న అక్రమణలను తొలగించడం జరుగుతున్నదని మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు తెలిపారు. వ్యాపారస్తులు పట్టణ అభివృద్ధికి స్వచ్ఛ రేపల్లెకు స్వచ్ఛందంగా సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల నమోదు పెంచాలి

విశాలాంధ్ర – చీరాల టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి గంగాధరరావు అన్నారు.శనివారం మండలంలోని పేరాలలోని ఆంధ్ర రత్న మున్సిపల్‌హై స్కూల్ ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగాధరరావు మాట్లాడుతూ టీచర్ హ్యాండ్ బుక్, విద్యార్థులు పరీక్షలు రాయటానికి అసెస్మెంట్ బుక్ గురించి,చదువులో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రెమిడీయల్ తరగతులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో చీరాల మండల విద్యాశాఖ అధికారి పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు,కాంప్లెక్స్ చైర్మన్ టి.కృష్ణమోహన్‌రావు, ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వరరావు, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్‌లు, సిఆర్పి ధనలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంగులూరులో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర – జె.పంగులూరు : జె.పంగులూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల తాసిల్దార్ పోపూరి సింగారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కే.స్వరూప రాణి, ఎంఈఓ గోగుల వీరాంజనేయులు పాల్గొని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని గ్రామ ప్రజలకు, విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది స్థానిక నాయకులు పంగు లూరు మండల టిడిపి అధ్యక్షులు రావురి రమేష్ బాబు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.

సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేయాలి

– కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-మార్కాపురం : మార్కాపురం శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయటంపై మరింతగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారు లను ఆదేశించారు. శనివారం పట్టణంలోని శ్రీని వాస ఫంక్షన్ హాలులో జరిగిన డివిజన్ లోని మం డల, డివిజన్ స్థాయి అధికారుల ప్రత్యేక సమా వేశంలో స్థానిక శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల పురో గతిపై శాఖల వారీగా సమీక్షించారు. సంబంధిత శాఖలు మరింత సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను జిల్లా అధికారులు పరిష్కరించాలని, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఆమె సూచించారు. పథకాల అమ లులో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్తే, వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటా రని కలెక్టర్ తెలిపారు. పి.ఎం.జన్ మన్ పథకంలో భాగ ంగా గిరిజన ఆవాస గ్రామాలలో అర్హులకు ఇల్లు, ఇతర మౌలిక సదు పాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో స్థానిక అటవీ అధికారుల తరపు నుంచి ఏమైనా జాప్యం జరిగితే డీఎఫ్ఓ దృష్టికి తీసుకువెళ్లాలని చెప్పారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబల కుండా వైద్య సిబ్బంది మరింత అప్రమ త్తంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టళ్లు, పాఠశాలలు, అంగనవాడి సెంటర్లలో దోమల మందు స్ప్రే చేయించాలన్నారు. సీజనల్ వ్యాధుల వలన ప్రజలు ఎవరైనా చనిపోతే సంబంధిత వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటా నని కలెక్టర్ హెచ్చరించారు. కాగా, ఈ దిశగా తీసుకుంటున్న చర్యలను డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు ఆమెకు వివరించారు. బడి ఈడు పిల్లలం దరూ ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా ఎం.ఈ.ఓ.లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. బంగారు బాల్యం అమలు, పిల్లలకు పాఠశాలల్లో ఏమైనా ఇబ్బంది కలిగితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లేలా 1098 నెంబర్ పై అవగాహన కల్పించడం, రెగ్యులర్‌గా పాఠశాలలను సందర్శించి విద్యా ర్థులకు వైద్య పరీక్షలు చేయ టం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించా లని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఇతర డివిజ న్లతో పోలిస్తే మార్కాపురంలో పురోగతి కొంత నెమ్మదిగా ఉందని, దీనిని వేగవంతం చేయడానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో సంబంధిత శాఖలు సమన్వయంగా పనిచేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, మార్కా పురం, గిద్దలూరు అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్లు జి.సందీప్ కృపాకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సభ్యుల అభివృద్ధి ప్రణాళిక పై సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని ప్రతి పంచా యతీలో సభ్యులు అవసరాల స్థితిగతులపై సర్వే చేపట్టి వారికి కావలసిన జీవనో పాదులను కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని వెలుగు ఏపిఎం ఎం హను మంతరావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో శనివారం గ్రామ సంఘ సహాయ కులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామ శ్రేయస్సు స్థితిస్థాపక ప్రణాళికలపై స్వయం సహాయక సంఘా లకు అవగాహన కల్పించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వ్యక్తిగత అవసరాలను గుర్తించి వారికి కావలసిన జీవనోపాదులను కల్పించాల న్నారు. మండల సమైక్య అధ్యక్షురాలు ఈ వెంకాయమ్మ, కోశాధికారి మంద లపు సేనాపతి, వెలుగు సిసి కే కోటేశ్వరరావు, కే రత్నకుమారి, అకౌంటెంట్ జి మార్తమ్మ, స్వయం సహాయక సభ్యులు, వివో ఏలు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం చేపట్టే స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వెలిగండ్ల మండ లం పరిధిలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని మరప గుంట్ల పంచాయతీ బస్టాండ్ సెంటర్ ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, కనిగిరి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పరిసరాలు శుభ్రంగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్ వలన ప్రాణాంతక మైన క్యాన్సర్ వంటి వ్యాధులు వస్తాయని దశలవారీగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిర్మూలిం చాలన్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ అన్నపురెడ్డి కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీ నాగులవరం పాఠశాలలో క్లస్టర్ సమావేశం

హ్యాండ్ బుక్స్ అందజేసిన ఎంఈఓ జె ప్రసాద్ రావు



విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని చింతపూడి నాగుల వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల క్లస్టర్ సమావేశం నిర్వహించారు సమా వేశమునకు మండల విద్యాశాఖా ధికారి జె ప్రసాదరావు పాల్గొని 1 నుండి 5 వ తరగతులు బోధించే ఉపాధ్యాయులకు 18 హ్యాండ్ బుక్స్, 1,2 తరగతులకు బోధించే ఉపాధ్యాయు లకు 3 హ్యాండ్ బుక్స్,3,4,5 తరగతులు బోధించే ఉపాధ్యాయులకు 4 చొప్పున హ్యాండ్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 వ తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థినీ విద్యార్థులను 6 వ తరగతులలో చేరే విధంగా చూడాలన్నారు విద్యార్థులు చదువుపై శ్రద్ధ చూపించేలాగా కృషి చేయాలని కోరారు హ్యాండ్ బుక్స్‌లో పాఠ్య చరణ, బోధన విధానాలు, మూల్యాంకన సంబంధించిన విషయాలపై అవగా హన కల్పించారు విద్యార్థులు డ్రాపౌట్ కాకుండా చూడాలని, విద్యార్థినీ విద్యా ర్థుల హాజరును 10 గంటల లోపు పూర్తిచేయాలని సూచించారు.కార్యక్ర మంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు బూదాల డేవిడ్, పెద్దరాజుపాలెం ప్రధానో పాధ్యాయులు కె వెంకటేశ్వర్లు, సెక్రటరీ జి శ్రీనివాసులు, ఆర్పి లు షేక్ పాదు షా, సిహెచ్ చంద్రశేఖర్ వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుభాషిణికి అభినందనలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని గుంతచెన్నంపల్లి గ్రామంనకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఉల్లిపాయల సుబ్బరాయుడు సతీ మణి సుభాషిణి ఇటీవల కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన సందర్భంగా మండల జన సేన పార్టీ నాయకులు గూడంశెట్టి రవి కుమార్ అభినం ద నలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ద్వారా సమస్యలను పరిష్కరించుటకు కృషి చేయాలని కోరారు. జనసేన పార్టీ తరపున గుర్తించి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు రియాజ్, కనిగిరి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వరి కూటి నాగరాజుకు సహకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

యుటిఎఫ్ ఆడహక్ కమిటీ కార్యదర్శిగా సాంబశివరావు

విశాలాంధ్ర- సీఎస్‌పురం : మండల కేంద్రంలోని శీలంవారిపల్లి కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో పిజిటి, కెమిస్ట్రీ ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న వి సాంబశివరావును ఇటీవల యుటిఎఫ్ జిల్లా ఆడహక్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శుభ సందర్భముగా సిఎస్పురం మండల యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్ వెంకటరామయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ, సేవా మనోభావాతో పనిచేసే సాంబశివరావుకు ఈ పదవికి ఎంపిక చేయడం గర్వకారణమని పేర్కొన్నారు విద్యారంగాన్ని, యుటిఎఫ్ శాఖ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

పంచాయితీ కార్యాలయ రికార్డులను ఎంపీడీఓ పరిశీలన

విశాలాంధ్ర-టంగుటూరు : డిప్యూ టీ ఎంపీడీవో కేవీ రామ సుబ్బారావు మండల కేంద్ర మైన టంగుటూరు పంచాయితీ కార్యాల యాన్ని శనివారం సందర్శించి రికార్డులను పరిశీ లించారు. పంచాయతీకి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

విశాలాంధ్ర-టంగుటూరు : విద్యార్థులను భావిభారత పౌరు లుగా తీర్చిదిద్దా లని క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తూర్పునాయుడుపాలెం (క్లస్టర్) పరిధిలోని 10 ప్రాథమిక 3 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు సమావేశం తూర్పు నాయుడుపాలెం క్లస్టర్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎన్వి సుధారాణి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తూర్పు నాయుడు పాలెం క్లస్టర్ పరిధిలోని ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో తూర్పునాయుడుపాలెం క్లస్టర్ పరిధిలోని అన్ని పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని హెచ్ఎం సుధారాణి పిలుపునిచ్చారు. పాఠశాలల పరిశుభ్రంగా ఉంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై విద్యార్థులకు అవగాహనతో పాటు మెరుగైన విద్యా ప్రయోజనాలపై దృష్టి సాధించేలా విద్యార్థులను తయారు చేయాలని కోరారు పాఠశాలలో అన్ని రికార్డులను, విద్యార్థులు ఉపాధ్యాయులు హాజరు సరియైన సమయంలో నమోదు చేయా లని ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో వల్లూరు హెచ్ఎం రమణారెడ్డి మరియు కారుమంచి ఇన్చార్జి హెచ్ఎం డియల్ సుధాకర్ క్లస్టర్ సిఆర్పి శ్రీనివాస్ సిబ్బంది పి సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులలో అభ్యాసన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విద్యార్థులలో కనీస అభ్యాసన ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ2 బరిగా నరసింహారావు పేర్కొన్నారు. శని వారం మండలంలోని పెదారికట్ల ,గొట్ల గట్టు ఉన్నత పాఠశాలలో జరిగిన క్లస్టర్ సమావేశాలను పర్యవేక్షించి మాట్లా డారు. అకాడమిక్ అంశాలు అడ్మినిస్ట్రేషన్ అంశాలను గురించి ఉపాధ్యాయు లకు వివరించి పలు సూచనలు సలహాలు చేశారు. క్లస్టర్ ప్రధానోపాధ్యా యులు పద్మావతి ఆదినారాయణ, ఆయా క్లస్టర్ పరిధిలోని ప్రాథమిక ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : ఆరవ ఐ.సి.ఎ.ఆర్ డీన్స్ కమిటీ సిఫార్సు మేరకు పాఠ్యాంశాలను క్రోడీకరించి క్రమబద్ధీకరించిన "ఫండ మెంటల్స్ ఆఫ్ ప్లాంట్ పాథా లజీ "అనే పుస్తకాన్ని కళ్యాణి పబ్లికేషన్స్ న్యూఢిల్లీ వారిచే ముద్రించబ డినది. ఈ పుస్తకాన్ని శనివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్ర టరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా తొలి ప్రతిని పుస్తక రచయిత అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ యన్ శంకర్ రెడ్డి పార్థసారథికి అందజేశారు. ఈ సందర్భంగా పుస్తకాని రచించిన శంకర్ రెడ్డిని పార్థసారథి, కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అభినందిం చారు. అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ రామాం జనే యులు, డాక్టర్. అభిలాష్ నాయక్, సంతోషి, డాక్టర్ అభిగ్న, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి, టి బాబురావు, కళాశాల జూనియర్ అసిస్టెంట్ ఖాసిం భాష, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి

విశాలాంధ్ర-సంత నూతల పాడు : ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ విని యోగం తగ్గించి ప్లాస్టిక్ నిర్మూ లన రహిత సమాజం కోసం కృషి చేయాలని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీకాంత్ కోరారు. మండల కేంద్రమైన సంత నూతల పాడు మద్దులూరు బస్టాండ్ సెంటర్ నందు రాష్ట్ర ప్రభుత్వం జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర గ్రామ ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వేర్థాలను రోడ్లపై వేయరాదని అన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుందని తెలిపారు. అనంతరం రోడ్లపై వేసిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్ఐ వేజెండ్ల అజయ్ బాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అద్దంకికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్ రాక

విశాలాంధ్ర-అద్దంకి : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభ ఈనెల 23వ తేదీన అద్దంకిలో జరుగుతున్న సందర్భంగా సభను జయప్రదం చేసేందుకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరవుతున్నట్లు సింగరకొండ తెలిపారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల సీపీఐ కార్యదర్శులు, గ్రామ శాఖల బాధ్యులు హాజరుకావాలని సింగరకొండ పిలుపునిచ్చారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - అద్దంకి : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె శనివారం ఏడవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా కార్మికుల సమ్మెకు ప్రజారోగ్య వేదిక రాష్ట్ర నాయకులు కాపూరి రఘు చంద్ దీక్షా శిబిరామ్ వద్ద మద్దతు తెలి పారు. రవిచంద్ర మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్స్ కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు చెల్లించాలని, కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదుచేసిన కార్మికుల పేర్లను ఆన్‌లైన్‌లో తొలగించాలని, కార్మికులకు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదాం, సామ్యూల్, భీష్మ, మారుతి, మార్కు,అలివేలమ్మ పాల్గొన్నారు.

పీ4 విధానం ద్వారా నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం

విశాలాంధ్ర - బాపట్ల : పీ4 విధానం ద్వారా నిరు పేద కుటుంబాలను ఆర్థిక ంగా బలోపేతం చేయ వచ్చని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. శనివారం నంది రాజు తోట గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 పద్ధతిలో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయవచ్చు అనే విధానాన్ని ఆయన రూపొందిం చాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నందిరాజు తోట,హైదరపేట గ్రామాలలో గతంలో 83 మందిని బంగారు కుటుంబాలుగా చేర్చడం జరిగిందని వారిలో సర్వే అనంతరము 16 కుటుంబాలను బంగారు కుటుంబాలను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు.ఇప్పుడు కొత్తగా 39 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనది అన్నారు.ఇప్పటివరకు రెండు గ్రామాలలో 106 మందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేయడమైనదని వారిలో 12 కుటుంబాలు షెడ్యూలు తెగలకు(ఎస్.టి) చెందిన వారిని,57 కుటుంబాలు షెడ్యూల్ కులాలకు(ఎస్‌సి) చెందిన వారని,36 కుటుంబాలు వెనుకబడిన తరగతులు(బిసి) చెందిన వారిని,ఒక కుటుంబం ఇతరులకు(ఓసి) చెందిన వారని ఆయన తెలిపారు. నందిరాజు తోట గ్రామంలో సుమారు 1050 కుటుంబాలు ఉన్నాయని,ఇక్కడ 3 వేలు పైచిలుకు జనాభా నివసిస్తున్నారన్నారు. ఆదాయ విషయంలో తక్కువ ఆదా యం ఉన్న కుటుంబాలని లెక్కల ప్రకారం 150 కుటుంబాలు ఉన్నాయని తెలిపారు.కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, సిపిఓ షాలేమ్ రాజు,బీసీ సంక్షేమ అధికారి శివలీల, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి.గ్లోరియా, ఎంపీడీవో బాబురావు తదితరులు పాల్గొన్నారు.

దుడ్డు ప్రభాకర్‌ను వెంటనే విడుదల చేయాలి

● భారత రాజ్యాంగాన్ని దేశంలో అమలు చేయాలి

● రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్

విశాలాంధ్ర-ఒంగోలు: దేశంలో పీడిత కులాల ప్రజల కోసం గొంతు విప్పుతున్న ఉద్యమకారులను, ప్రజాస్వామ్యక వాదులను అక్రమంగా అరెస్టు చేయటం రాజ్యాంగం ప్రతిపాదించిన హక్కులకు భంగం కలిగించటమేనని హైకోర్టు రిటైనింగ్ న్యాయమూర్తి జస్టిస్ బి చంద్రకుమార్ పేర్కొన్నారు. కే ఎన్ పి ఎస్ ఆధ్వర్యంలో కే ఎన్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దుడ్డు ప్రభాకర్ విడుదల చేయాలని ఒంగోలులోని అంబేద్కర్ భవనంలో శనివారం నిర్వ హించిన రాష్ట్ర సదస్సు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కు ప్రశ్నించే హక్కు, మాట్లాడే హక్కు జీవించే హక్కు రాజ్యాంగంలో పొందుపరిస్తే, వాటిని కాలరాసే హక్కు ఎవరికీ లేదన్నారు. ప్రభుత్వాల మీద తమ అసంతృప్తిని వ్యక్తపరిచే హక్కు ప్రజలకు ఉందన్నారు. ప్రజల ఆకాంక్షల కోసం వారి హక్కు కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేయడం రాజ్యాంగ వ్యతిరేక చర్య అన్నారు. ఉమ్మడి హైకోర్టు మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఏ సత్య ప్రసాద్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఉన్న నల్ల చట్టాలను దేశంలోని పౌరులపై, ప్రజాస్వామ్యకు వాదులపై ప్రయోగించడం దుర్మార్గమన్నారు. కుల నిర్మూలన ఎజెండాతో, ప్రజలతో ఉండి పనిచేస్తున్న దుగ్గు ప్రభాకర్ పై ఉపా కేసు ప్రయోగించి బెయిల్ నిరాకరించటం బాధాకరమన్నారు. వీక్షణ మెడికల్ వేణు గోపాల్ మాట్లాడుతూ దేశంలో ఉన్న సహజ వనరులను, సంపదలను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి ఛత్తీస్‌గఢ్‌లో ఉన్న ఆదివాసీలపై అత్యాచార, హత్యలు చేసి అడవి నుండి ఆదివాసీలను ఖాళీ చేయించి, కార్పొరేట్లకు అప్పజెప్పే కుట్రలో భాగంగానే ఆపరేషన్ కగార్ పేరుతో హింసను మొదలుపెట్టి దేశంలో ఉన్న పౌరులపై యుద్ధం చేస్తున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రతి పక్షాలను అర్బన్ నక్సలైట్లుగా, ఇది ప్రజాస్వా మ్యంలో ఎక్కువ కాలం మనగలదని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర సహాయ కార్యదర్శి దుడ్డు వెంకటరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. సదస్సులో విరసం రాష్ట్ర నాయకులు జి కళ్యాణ్ రావు, నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సమస్య రాష్ట్ర నాయకులు మాచర్ల మోహన్‌రావు, ప్రజా కళామండలి రాష్ట్ర కార్యదర్శి జె కోటి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్ల : కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంతో కలిగే నష్టాన్ని వివరిస్తూ అవగాహన ర్యాలీని శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం ప్రాణాంతకం,భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడుకుందాం,ప్రకృతిని ప్రేమిద్దాం-పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అంటూ విద్యార్థులు పెద్దఎత్తున నినదిం చారు. ర్యాలీలో 2000 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ముందుగా చెత్త డంపింగ్ యార్డ్ వద్దకు చేరుకున్న వేలాదిమంది విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై కలెక్టర్ స్వయంగా అవగాహన కల్పించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరించారు.ఈ తరం ప్రజలు చేస్తున్న పొరపాట్లు రాబోయే తరాలకు నష్టాన్ని కలిగించరాదన్నారు.చెత్తతో భూమి, వాయువు, జలాలు కాలుష్యం గాకుండా ప్రజలు,పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు.నేటి విద్యార్థులు చైతన్యంతో భావితరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలని కోరారు. భూమిలో కుళ్ళిపోయే వ్యర్థాలు ఒక బుట్టలో,ప్లాస్టిక్ వ్యర్థాలను వేరొక బుట్టలో వేసేలా మీ ఇంటి నుంచి వ్యర్థాలను విభజించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు,ప్రజలందరితో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం జిల్లా కలెక్టర్,బాపట్ల ఎమ్మెల్యేలు కలసి పారిశుద్ధ్య కార్మికులను పుష్పమాలతో సత్కరించారు. క్యాన్సర్ వ్యాధికి కారణమయ్యే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తి, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ప్రకటించారు.ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించుకోవాలన్నారు.ప్లాస్టిక్ రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశామన్నారు.ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోగలమని జిల్లా రెవిన్యూ అధికారి,పురపాలక సంఘం ప్రత్యేక అధికారి జి. గంగాధర్ గౌడ్ తెలిపారు.మనం నివాసం నివసించే చుట్టూ పక్కల ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మానవ మనుగడకు పెనుభూతంగా మారుతున్న ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు,మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,ఆర్డీవో గ్లోరియా,సిపిఓ షాలేమ్ రాజు,వివిధ శాఖల జిల్లా అధికారులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- ఏఆర్ డీఎస్పీ విజయ సారధి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఆర్ డీఎస్పీ విజయ సారధి అన్నారు.జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాల్లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ప్రారంభించి ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించావాలని ఇచ్చిన సూచనలతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా ఏఆర్ డీఎస్పీ విజయ సారధి, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, ఎమ్.టి ఆర్ఐ శ్రీకాంత్, ఇతర పోలీసు అధికారులు ఏఆర్ సిబ్బంది అందరు కలిసి పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో ఉన్న పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను, ఎస్పీ క్యాంప్ కార్యాల యాన్ని వాటి పరిసరాలను శుభ్రం చేశారు.భావితరాలకు మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

సీసీ రోడ్లు,డ్రైనేజీల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పురపాలక సంఘ పరిధిలో పలు వార్డుల్లో నూతనంగా సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి రూ.9 కోట్లు అంచనాల నిధు లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టిడిపి సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ శనివారం శంకుస్థాపన చేశారు.రెవిన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పట్టణ అభివృద్ధికి మంజూరు చేసిన రూ.9 కోట్లు నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు వార్డుల వారీగా చేపట్టడం జరిగిందని కమిషనర్ సాంబశివరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు, కమిషనర్ సాంబశివరావు,డిఈ మధుసూదన్ రావు,ఏఈ జాన్ శామ్యూల్, ఆర్ఐ ప్రసాద్, టిడిపి నాయకులు పంతాని సాయికుమార్,దేవగిరి రవిశంకర్, ధర్మతేజ, తెలుగు యువత నాయకులు కొలసాని రాము,నాలుగో వార్డ్ టిడిపి అధ్యక్షులు ఎన్వి ఉమామహేశ్వరరావు, టి.శివాజీ, జే.సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు మేక రామకృష్ణ,మాజీ కౌన్సిలర్ దేవగిరి రంగారావు, ఎం.సోములు, కొండవీటి వరప్రసాద్, సచివాలయ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.